మహిళా మండలి కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ కస్తూరిబాయి, డాక్టర్ ఉమలతో మాట్లాడుతున్న మంత్రి మనోహర్

మహిళా మండలి కమిటీని కలిసిన మంత్రి మనోహర్

● భవనాన్ని ప్రభుత్వానికి అప్పగిస్తామన్న కమిటీ

తెనాలి అర్బన్, జూలై 8: పట్టణంలోని కొత్తపేట మహిళా మండలి భవనాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం సందర్శించారు. మహిళా మండలి కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ ముద్దన కస్తూరిబాయి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ, మాజీ ఎంపీపీ కొడాలి ఆదిలక్ష్మిలతో ఆయన సమావేశమయ్యారు. స్థలాన్ని, భవనంతో పాటు ప్రభుత్వానికి అప్పగిస్తామని ఇందుకు తగిన ఏర్పాట్లకు సహకరించాలని మంత్రిని కోరారు. 1967లో తెనాలికి చెందిన వైద్యురాలు ఝాన్సీవాణి ఈ స్థలాన్ని తన ఆర్థికసాయంతో పాటు దాతలు తోడ్పాటు తీసుకుని కొనుగోలు చేశారు. 514 గజముల స్థలంలో మహిళా మండలి కార్యకలాపాల కోసం భవనం నిర్మించారు. 1968లో కొంత భాగాన్ని బాలల గ్రంథాలయానికి కేటాయించారు. కొన్నేళ్ల పాటు చురుకుగా సాగిన మహిళా సమావేశాలు తరువాత కాలంలో తగ్గిపోయాయి. ప్రస్తుతం గ్రంథాలయం నడుస్తుండగా అది కూడా అంతంత మాత్రంగానే ఆదరణ ఉంది. మహిళా మండలి కమిటీ సభ్యులు పెద్దవారు కావడంతో నిర్వహణ సమస్య కూడా ఎదురు కావడం, ఆక్రమణలకు లోనుకాకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వానికి ఇచ్చే తలంపు కలిగిందని మంత్రికి వారు వివరించారు. దీంతో ఈ స్థలాన్ని భవనాన్ని ఎలా సద్వినియోగం చేయాలో ఆలోచించి నిర్ణయం తీసుకుందామని ఆయన వారికి తెలిపారు.

మంత్రి మనోహర్‌కు శుభాకాంక్షలు

తెనాలి రూరల్, జూలై 8: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ, లక్ష్మీప్రసాద్ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ ఇంటి వద్ద మనోహర్‌కు స్వాగతం పలికి దుశాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం: నాదెండ్ల

తెనాలి, మారీసుపేట జూలై 8: పట్టణ పరిసర ప్రాంతాలలో రోటరీ క్లబ్ వారు పేద ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర పౌరసరఫర శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. స్థానిక మారీసుపేటలోని గౌతమ్ గ్రాండ్ హోటల్‌లో సోమవారం రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని రక్త సేకరణ విషయంలో రోటరీ క్లబ్ వారు రక్తదాన శిబిరాలను నిర్వహించాలని సూచించారు. రోటరీ క్లబ్ పీడీజీ అన్నే రత్నప్రభాకర్, ఏజీ మలినేని పెరుమాళ్ళు తదితరులు ప్రసంగించారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఈదర శ్రీనివాసరావు, కార్యదర్శిగా బి మురళీకృష్ణ, ట్రెజరర్‌గా రమేష్‌కుమార్ బన్సాలి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లతో రత్నప్రభాకర్ ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో రోటేరియన్స్ ఈదర వెంకటపూర్ణచంద్, గుత్తా వెంకటత్నం, డాక్టర్ డి రవీంద్రనాద్, కె ఉపేంద్ర, జీవీ నారాయణ, బత్తుల వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

పెదకాకాని, జూలై 8: అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు సోమవారం పెదకాకాని పోలీసులు తెలిపారు. జాతీయ రహదారి నుంచి నంబూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి సమీపంలోని ప్రైవేట్ గిడ్డంగుల వద్ద ముళ్ళపొదల్లో సుమారు 35 సంవత్సరాల వయసుగల వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. అతని ఛాతీపై కవిత అని పచ్చబొట్టు ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

నంబూరులో 24 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మండల పరిధిలోని నంబూరు గ్రామంలో 24 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు పెదకాకాని పోలీసులు సోమవారం తెలిపారు. నంబూరు నుంచి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఈ రేషన్ బియ్యం పట్టుకున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

తెనాలి, మారీసుపేట జూలై 8: పట్టణంలో ఆక్రమల తొలగింపు కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు కొనసాగిస్తున్నారు. బుర్రిపాలెం రోడ్డులో సోమవారం మున్సిపల్ అధికారులు డ్రెయిన్లపై ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ సిటీ ప్లానర్ సుధాకర్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ బి శేషన్న పర్యవేక్షణలో ఆక్రమణలను తొలగిస్తున్నామన్నారు. ఈ సందర్భంలో కొంత మంది ఆక్రమణదారులు మున్సిపల్ సిబ్బందితో వివాదానికి దిగారు. పోలీసు సిబ్బంది చొరవతో వివాదం సద్దుమణిగింది. డ్రెయిన్‌లలోని సిల్ట్‌ను, వ్యర్థాలను, ప్లాస్టిక్ వ్యర్థాలను జేసీబీల సాయంతో తొలగించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రామచంద్రరావు, శ్రీనివాసరావు, బాజీ, మున్సిపల్, శానిటేషన్, సచివాలయ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు రెస్ట్‌రూం ఏర్పాటుచేయాలి

తెనాలి రూరల్, జూలై 8: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో పనిచేసే ఉద్యోగులకు రెస్ట్‌రూంతో పాటు లాకర్లు సమకూర్చేలా కృషిచేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్‌కు పలువురు కార్మికులు వినతిపత్రం అందించారు. బస్టాండ్ పరిసరాలు వర్షం వస్తే ఆ నీటితో నిండుతుందని వాటిలో నుంచి కార్మికులు, ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. త్వరలోనే తెలిపిన ప్రతి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని మనోహర్ స్పష్టం చేశారు. సుధాకర్, కన్నా, బాబు, విజయ్‌కుమార్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆర్థిక సాయం

తెనాలి అర్బన్, జూలై 8: సమాజానికి సాయం అందించాలని బామ్మ చెప్పిన మాటలను మనుమరాళ్లు గుర్తు పెట్టుకున్నారు. ఆమె పేరిట రూ.50 వేలు సాయాన్ని సోమవారం ఇంజనీర్ చదివే విద్యార్థుల తల్లులకు అందజేశారు. నందులపేటకు చెందిన మామిడాల సీతామహాలక్ష్మికి ముగ్గురు మనుమరాళ్లు ఆమె చెప్పిన ప్రకారం బాగా చదివి ముగ్గురు ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడ్డారు. మనుమరాళ్లు వెంకటశివనీలిమ, నివేదిత, నిశాంతిలు ఆమె జ్ఞాపకార్థం ఈ సాయాన్ని అందజేస్తున్నట్లు చెప్పారు. బ్రాహ్మణ పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పురుషోత్తమశర్మ, ఎల్.లక్ష్మణరావు, రాంగోపాల్, దత్తాత్రేయశాస్త్రి పాల్గొన్నారు. అలాగే కొడవటిగంటి కుమారి ల్యాప్‌టాప్‌లు అందిస్తానని హామీ ఇచ్చారు.

తహసీల్దార్ కార్యాలయానికి 9 అర్జీలు

తెనాలి రూరల్, జూలై 8: తహసీల్దార్ కార్యాలయానికి సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 9 అర్జీలు అందినట్లు తసీల్దార్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. అందులో సర్వే-2, పట్టాదార్ పాసుపుస్తకానికి 1, పంచాయతీరాజ్‌కు సంబంధించి 1, హౌసింగ్ సంబంధించి 1, ఇతర సమస్యలతో 4 అందాయన్నారు.

అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

● సహాయ మలేరియా అధికారి ప్రభాకరరెడ్డి

తెనాలి, మారీసుపేట జూలై 8: పట్టణ ప్రజలు వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి అన్నారు. స్థానిక రామలింగేశ్వరపేటలోని మమత నర్సింగ్ హోమ్‌లో సోమవారం డెంగ్యూ, డయేరియాపై అవగాహన కార్యక్రమాన్ని మలేరియా అధికారులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహాయ మలేరియా అధికారి ప్రభాకరరెడ్డి పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి బాల చంద్రమౌళి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ టి.రమేష్, హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంటులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సభ్యులకు సత్కారం


నూతన కార్యవర్గ సభ్యులను సత్కరిస్తున్న గణేష్ యూత్ కన్వీనర్ మురళి, నాగభూషణం తదితరులు

తెనాలి, మారీసుపేట జూలై 8: రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం నూతన అధ్యక్ష, కార్యదర్శులను గణేష్ యూత్ సభ్యులు ఘనంగా సత్కరించారు. స్థానిక గంగానమ్మపేటలోని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి కార్యాలయంలో సోమవారం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ప్రమాణస్వీకారం చేసిన ఈదర శ్రీనివాసరావు, బి మురళీకృష్ణలను అంగకుదురు గణేష్ యూత్ కన్వీనర్, టీడీపీ నాయకులు వీరవల్లి మురళి, గ్రామ ఉపసర్పంచ్ కనగాల నాగభూషణంలు దుశ్శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఈదర వెంకట పూర్ణచంద్, నల్లూరి వెంకటేశ్వరావు, ఉపేంద్ర, షేక్ సలాం, ఎస్‌డీ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇక నామమాత్రపు ధరకే ఇసుక

● నూతన ఇసుక విధానంపై వినియోగదారుల్లో సంతోషం
● గత వైసీపీ ప్రభుత్వ కాలంలో భారీ ధరలతో దోపిడీ
● ఒక్క గుంటూరు జిల్లాలోనే 9లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ
● కొల్లిపరలో పర్యవేక్షించిన గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి

కొల్లిపర స్టాక్ పాయింట్‌లో రసీదును పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

తెనాలి, జూలై 8, (ఆంధ్రజ్యోతి): ఇసుక... ఉచితం... ఆ మాట వింటే ఇటు వినియోగదారుల్లో, అటు కార్మికుల్లో చెప్పలేనంత ఆనందం. పేద, మధ్యతరగతి వారికయితే తమ సొంతింటి కల నెరవేర్చుకోటానికి వెసులుబాటు లభించిందన్న ఆశలతో కూడిన భరోసా వారి ముఖాల్లో కనిపిస్తోంది. వారందరి సంతోషం, హర్షాతిరేకాలమధ్య కూటమి ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చినట్టే సోమవారం ఉచిత ఇసుకను ప్రారంభించింది. ఎన్నికలకు ముందు ఇసుకను సామాన్యుడికి అందుబాటులోకి తీసుకొస్తామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారని, ఆయనకు రుణపడి ఉంటామంటూ కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తుంటే, కేవలం నామమాత్రపు ఖర్చులతోనే ఇసుక అందుబాటులోకి రావటంతో వినియోగదారులు భవన నిర్మాణాలను వేగవంతం చేసేందుకు సిద్ధమవుతున్నారు. గత ప్రభుత్వ కాలంలో ఇసుక కోసం పడ్డ కష్టాలు గుర్తొచ్చి ఇప్పటికీ శాపనార్థాలు పెడుతూనే ఉండటం విశేషం. అప్పట్లో ఇసుక చిన్నపాటి నిర్మాణదారులకు అందటం కష్టమయిపోయిన విషయం తెలిసిందే. సామాన్యుడికి ఇసుక అందుబాటులోలేక, ఉన్నా అందనంత ధరతో నిర్మాణాలు ఆగిపోయి కార్మికుల పస్తులు, ఆత్మహత్యలు... ఇది గత వైసీపీ ప్రభుత్వ కాలంలో పరిస్థితి ఇది. లారీలకు లారీల ఇసుక ఎక్కడికి పోతుందో తెలియదు... స్థానికులకు కావాలంటే భారీగా చెల్లించుకున్నా అందుతుందన్న నమ్మకంలేదు. వైసీపీ నేతల గుప్పిట్లో వారు చెప్పిందే ధర. అధికారికంగా చెల్లించే ధర ఒకటయితే, దానికి రెట్టింపు నేతలకు, దళారులకు ముట్టచెప్పుకోవలసిందే. గత ఐదేళ్లుగా ఇసుక కోసం కష్టాలు పడనివారు లేరంటే అతిశయోక్తి కాదు. ఇటువంటి పరిస్థితుల్లో ఉచిత ఇసుక విధానాన్ని కొత్త ప్రభుత్వం ప్రకటించటంతో అందరిలో ఆనదం వెల్లివిరిసింది. సోమవారం గుంటూరు జిల్లా లింగాయపాలెం, తాళ్లాయపాలెం, గుండిమెడ, మున్నంగి, కొల్లిపర ప్రాంతాల్లో నిల్వఉన్న ఇసుకను ఉచిత ఇసుక కింద ఇవ్వటం మొదలుపెట్టారు. అటు బాపట్ల జిల్లాలోనూ జువ్వలపాలెంలో ఉచిత ఇసుకను మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ప్రారంభించారు. ఇటు కొల్లిపర మండలంలోనూ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రారంభించారు. ఇప్పటివరకు ఇసుక అమ్మకాలు ఆగిపోయి ఉండటం, ఉచితంగా ఇసుక మొదలు కావటంతో సోమవారమే ఆయా ఇసుక డంప్‌ల దగ్గర వాహనాలు బారులుతీరాయి. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్‌కోసం ప్రయత్నాలు చేయటంతో సర్వర్ కొద్దిసేపు మొరాయించింది. అప్పటికే ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్నవారు ఇసుక డంప్‌ల దగ్గర బారులు తీరటం విశేషం.

లోడింగ్‌లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి: కలెక్టర్

కొల్లిపర, జూలై 8: ఇసుక లోడింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్లిపరలో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్‌ను సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఉచిత ఇసుక విధానంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మైనింగ్, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో చర్చించారు. స్టాక్ పాయింట్‌లలో ఏమైనా సమస్యలుంటే ప్రత్యేక నెంబరు 08632234301కు ఫిర్యాదుచేసిన తక్షణమే చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు మాత్రమే ఇసుకను సప్లయ్ చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో విష్ణుప్రసాద్, మైనింగ్‌శాఖ డీడీ చంద్రశేఖర్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఈబీ సీఐ చలం, ఎస్ఐ రవీంద్రరెడ్డి, ఈవోపీఆర్‌డీ పూర్ణశంకరరావు, డీఆర్‌డీఏ ఏపీఎం ప్రియదర్శిని, ఆర్ఐ శ్రీనివాసరావు ఉన్నారు.

ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం

మంత్రి నాదెండ్ల మనోహర్

నూతన బస్సుల ప్రారంభ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, అధికారులు

తెనాలి రూరల్, జూలై 8: ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచి సురక్షితంగా సకాలంలో గమ్యస్థానాలకు చేర్చేలా సంస్థను బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. సోమవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోను మంత్రి మనోహర్ సందర్శించారు. నూతనంగా తెనాలి నుంచి పలు ప్రాంతాలకు వెళ్లేందుకు ఏర్పాటుచేసిన ఆరు బస్సులను మనోహర్ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆర్టీసీ అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రయాణికులకు బస్టాండ్‌లలో సౌకర్యాలు కూడా అంతంతమాత్రమేనన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకోసం పనిచేస్తుందని ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా రద్దీగా ఉండే ప్రాంతాలకు నూతనంగా ఆరు బస్సులను ఏర్పాటు చేశామన్నారు. డిపో మేనేజన్ రాజశేఖర్, డీఎస్పీ రమేష్, మునిసిపల్ కమిషనర్ శేషన్న, పలువురు అధికారులు, సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమావేశం జరిగేలా చూడండి

● సబ్ కలెక్టర్‌కు పట్టణ, పరిసర ప్రాంత సంఘసభ్యుల వినతి

తెనాలి, రూరల్ జూలై 8: విద్యుత్ వినియోగదారులకు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకునేలా ఉపయోగకరంగా ఉన్న విద్యుత్ వినియోగదారుల సమావేశాన్ని తిరిగి నిర్వహించేలా ఆదేశాలివ్వాలని తెనాలి పట్టణ, పరిసర ప్రాంత అభివృద్ధికమిటీ అధ్యక్షుడు దరిశి శివకోటేశ్వరరావు సబ్‌కలెక్టర్ కార్యాలయ అధికారులను కోరారు. సోమవారం పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు పట్టణ, పరిసర ప్రాంత సంఘ సభ్యులతో హాజరైన దరిశి శివకోటేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా నూతనంగా వచ్చిన విద్యుత్ డీఈ విద్యుత్ వినియోగదారుల సమావేశాన్ని నిర్వహించడం లేదని ఆరోపించారు. విద్యుత్ వినియోగదారుల సమావేశం నిర్వహిస్తే ఆ సమావేశానికి డివిజన్‌లోని అన్ని శాఖల విద్యుత్ అధికారులు ఒకే చోట హాజరవుతారని ఫలితంగా సమస్యలు అక్కడ వారి దృష్టికి తీసుకువెళితే ఆ శాఖ అధికారి మినిట్‌బుక్‌లో నమోదు చేసుకుని వారం రోజుల లోపే పరిష్కరించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఇంత ఉపయోగకరంగా ఉన్న సమావేశాన్ని సంవత్సర కాలంగా విద్యుత్ శాఖ డీఈ నిర్వహించకపోవడంతో వినియోగదారుల సమస్యల పరిష్కారం తలకు మించిన భారంగా మారిందన్నారు. సబ్‌కలెక్టర్ చొరవచూపి తిరిగి సమావేశం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రావూరి శివశంకరరావు, అబ్దుల్ ఆరీఫ్, సోమయ్య శాస్త్రి, వాకా పేరిరెడ్డి, కే. సత్యనారాయణ, పూలా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన నాటికల పోటీలు ప్రారంభం

తెనాలి అర్బన్, జూలై 8: కళలను కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని మహిళా కమిషన్ మాజీ చైర్మన్ నన్నపనేని రాజకుమారి చెప్పారు. రోటరీ క్లబ్, ఈదర రామారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆహ్వాన నాటికల పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో పోటీలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ట్రస్ట్ అధ్యక్షుడు ఈదర వెంకటపూర్ణచంద్ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ, నేటి ఆధునిక ప్రపంచంలో రంగస్థల కళలకు ఆదరణ తగ్గుతుందన్నారు. దాతలు, సంస్థలు సహకారంతో సమాజంలో ఉన్న అసమానతలను, దుర్గుణాలను రూపుమాపి ప్రజలను చైతన్యపరిచే రంగస్థల కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రోటరీ క్లబ్ ప్రముఖ సేవకుడు అన్నే రత్నప్రభాకర్‌కు రోటరీ పితామహుడు పాల్‌హారీస్ పురస్కారంతో ఘనంగా సన్మానించారు. పావులూరి రాంబాబు, నల్లూరి వెంకటేశ్వరరావు, గుత్తా వెంకటరత్నం, కన్నెగంటి మురళీకృష్ణ, ఈదర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మొదటి రోజు నాటికలు ఇంద్రప్రస్థం, స్వప్నం రాల్చిన అమృతం, అందిన ఆకాశం నాటికలు ఆకట్టుకున్నాయి.

బాల్య వివాహాలను అరికడదాం

పొన్నూరు టౌన్, జూలై 8: బాల్య వివాహాలను అరికట్టి ఆడపిల్లలను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో ఎస్.వెంకటరమణ అన్నారు. కిషోర బాలికల బాల్య వివాహాల నిరోధంపై సోమవారం అవగాహన సదస్సు జరిగింది. ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు కిషోర బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దశావతార వెంకన్నకు ఆషాడం పట్టి

పెదకాకాని, జూలై 8: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుటి ఉన్న దశావతార వెంకన్న స్వామికి ఆషాడమాసం సందర్భంగా గుంటూరుకు చెందిన సునంద మిత్ర బృందం ఆషాడ పట్టి సోమవారం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బింగమనేని పూర్ణ బాస్కరరావు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

తెనాలి అర్బన్, జూలై 8: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని రణరంగ్ చౌక్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాడిబోయిన రాధిక, పార్టీ నాయకులు తాడిబోయిన రమేష్, దేసు శ్రీనివాసరావు, మాలేపాటి హరిప్రసాద్, బూరెల దుర్గాప్రసాద్, గుంటూరు కృష్ణ, కరారి హరీష్, గాడవర్తి హరేరామ్ తదితరులు పాల్గొన్నారు. మారీసుపేట కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు, పార్టీ నాయకులు పొన్నూరు శశి, రవికుమార్, బుల్లియ్య, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కొండవీటి సేవా సమితి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. పేరం సంజీవరెడ్డి, మెట్లు శ్రీనివాసరావు, చెన్నారెడ్డి, గోపి శ్రీనివాసరావు, పేరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● పొన్నూరు టౌన్: పొన్నూరు పట్టణ, మండలంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు కాంగ్రెస్, వైసీపీ ఆధ్వర్యంలో జరిగాయి. కాంగ్రెస్ ఇన్‌చార్జి జక్కా రవీంద్రనాద్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వైసీపీ ఇన్‌చార్జి అంబటి మురళి ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

● కొల్లిపర, జూలై 8: వల్లభాపురం, మున్నంగి, గుదిబండివారిపాలెం, చివలూరు, పాతబొమ్మువానిపాలెం, సిరిపురం తదితర గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ భీమవరపు పద్మావతి, సర్పంచులు పిల్లి రాధిక, అరుణాబాయ్, ఉపసర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి, నాయకులు సెర్ల కుటుంబరెడ్డి, ఈదా హర్షవర్ధన్‌రెడ్డి, ఈమని హరికోటిరెడ్డి, అవుతు బసవపున్నారెడ్డి, కల్లం వీరారెడ్డి, జొన్నల శివారెడ్డి, గుడిపిల్ల కృష్ణారెడ్డి, బట్టిప్రోలు శ్రీనివాసరావు, పిల్లి గంగాధర్, ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆషాడ పూజలు ప్రారంభం

పొన్నూరు టౌన్, జూలై 8: పట్టణంలోని నిడుబ్రోలులోని ఢిల్లీ పోలాక్షమ్మ ఆలయంలో సోమవారం ఆషాడ మాస పూజలు ప్రారంభమయ్యాయి. ఆషాడమాస ప్రారంభం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయంలో కొలువుతీరిన పోలాక్షమ్మకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆషాడ శ్రావణ మాసాల్లో జరిగే ప్రత్యేక పూజల కోసం ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లను చేశారు. పూజా కార్యక్రమాలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినవి

మేడూరి కుటుంబ వెంకట సుబ్బారావు S/o. వెంకట శాస్త్రి, మేడూరి శారద శ్రీ W/o. కుటుంబ వెంకట సుబ్బారావు, డోర్ నెంబర్ : 8-16-11, బాలాజీరావు పేట, తెనాలి, గుంటూరు జిల్లా, A.P. మాకు చెందిన తెనాలి మున్సిపల్ ఏరియా విస్తరణ పరిధిలోని డి.నెం: 39/5 లోని 299.81 చ.గ ఖాళీ స్థలము యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం 2686/2004. (SRO-Tenali) మా ఇంటి నుండి తెనాలి స్టేషన్ రోడ్‌లో జిరాక్స్ తీసుకొని వెళుతుండగా దారిలో ఒరిజినల్ దస్తావేజు పోయినవి. కావున ఎవరికైనా దొరికినచో ఈ నెంబర్ 9676370636 కు తెలుపగలరు.

పృథ్వి అసెట్ రీకనస్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్

PARAS

నమోదిత మరియు కార్పొరేట్ కార్యాలయం : డి.నం. 1-55, రాజ్యప్రసాదము, 4వ అంతస్తు, వింగ్-1, మస్జిద్ బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-84. CIN: U67120TG2007PLC053327, టెలిఫోన్ : 040-41413333, ఫ్యాక్స్ : 040-41413301, ఇమెయిల్: co@paras.org.in, Web: www.paras.org.in

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

అధీకృత అధికారి అనగా మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS)- సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా నిర్మాణాత్మక/వాస్తవిక స్వాధీనం చేసుకొనబడినట్టి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు 16.08.2024 (అనగా శుక్రవారం) ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా, అక్కడ ఏమున్నదో అది మరియు ఏది అక్కడ ఉంటే అదే ప్రాతిపదికన విక్రయించబడతాయని ఇందుమూలంగా ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు తనఖాదారులు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

ఒక పోర్ట్‌ఫోలియో క్రింద 30.06.2024 నాటికి రాబట్టుకొనుట కొరకు బకాయి మొత్తం రూ.35,80,28,439/- (రూపాయలు ముప్పై ఐదు కోట్ల ఎనభై లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది మాత్రమే), సెక్యూరిటీ క్రెడిటార్‌కు అనగా PARAS నుండి ఉన్న బకాయి వ్యయాలు మరియు తదుపరి వడ్డీతో.

రుణగ్రహీతలుగా ఉన్న మెస్సర్స్ కొతురి వెంకట రత్నం కంపెనీ (బకాయి రూ.9,24,21,863/-) మెస్సర్స్ శ్రీ లక్ష్మీ చిల్లీస్ ట్రేడింగ్ కంపెనీ (బకాయి రూ.3,53,60,042/-), మెస్సర్స్ శ్రీ రాఘవేంద్ర చిల్లీస్ ట్రేడింగ్ కంపెనీ (బకాయి రూ.3,53,62,328/-), శ్రీ వాసవి చిల్లీస్ ట్రేడర్స్ (బకాయి రూ.6,72,98,298/-), మెస్సర్స్ వరసిద్ధి వినాయక ట్రేడర్స్ (బకాయి రూ.3,51,46,593/-) & మెస్సర్స్ విజయలక్ష్మి చిల్లీస్ కార్పొరేషన్ (బకాయి రూ.9,24,39,315/-)	హామీదారులు/తనఖాదారులుగా ఉన్న శ్రీ కోతూరి వెంకట వరప్రసాదరావు గుప్త, శ్రీ కోతూరి వెంకటశివ కోటేశ్వరరావు గుప్త, శ్రీ వూర సత్యనారాయణ గుప్త, శ్రీమతి వూర రాజేశ్వరి, శ్రీమతి శ్యామల దేవి, శ్రీమతి అమర నాగమల్లేశ్వరి, శ్రీమతి కోతూరి సత్యవతి దేవి, శ్రీ వెంకట సుబ్బారావు కోతూరి, శ్రీమతి కోతూరి పావనిపద్మజ, శ్రీ అమర వెంకటేశ్వర్లు, శ్రీమతి గోప్త రాజరత్న సింధూరి, శ్రీ గోప్త సుబ్రహ్మణ్యం, శ్రీ గోప్త కృష్ణ రాఘవేంద్ర గుప్త

సెక్యూరిటీ క్రెడిటార్‌కు అనగా PARAS నుండి ఉన్న బకాయి వ్యయాలు మరియు తదుపరి వడ్డీతో 30.06.2024 నాటికి రాబట్టుకొనుటకొరకు బకాయి మొత్తం రూ.1,87,12,152/- (రూపాయలు ఒక కోటి ఎనభై ఏడు లక్షల పన్నెండు వేల ఒక వంద యాభై రెండు మాత్రమే)

రుణగ్రహీతగా మెస్సర్స్ శివసాయి రైస్ ఫ్యాక్టరీ	హామీదారులు / తనఖాదారులుగా ఉన్న శ్రీమతి కుసం శివ రామకృష్ణ రెడ్డి, శ్రీ బొమ్ము సాయికృష్ణారెడ్డి, శ్రీ కుసం శ్రీనివాసరెడ్డి మరియు శ్రీ బొమ్ము వెంకటరామిరెడ్డి

సెక్యూరిటీ క్రెడిటార్‌కు అనగా PARAS నుండి ఉన్న బకాయి వ్యయాలు మరియు తదుపరి వడ్డీతో 30.06.2024 నుండి రాబట్టుకొనుటకొరకు బకాయి మొత్తం రూ.7,33,09,765/- (రూపాయలు ఏడు కోట్ల ముప్పై మూడు లక్షల తొమ్మిది వేల ఏడు వందల అరవై ఐదు మాత్రమే)

రుణగ్రహీతగా మెస్సర్స్ వరుణ్ ఆగ్రో ప్రొడక్ట్స్	హామీదారులు / తనఖాదారులుగా ఉన్న శ్రీ మన్నవ జగదీష్ బాబు, శ్రీ పాలూరి శ్రీనివాస కిషోర్ రెడ్డి, శ్రీమతి మన్నవ స్వర్ణలత, శ్రీ ధరణికోట లక్ష్మీనారాయణ

సెక్యూరిటీ క్రెడిటార్‌కు అనగా PARAS నుండి ఉన్న బకాయి వ్యయాలు మరియు తదుపరి వడ్డీతో 30.06.2024 నుండి రాబట్టుకొనుటకొరకు బకాయి మొత్తం రూ.10,69,49,360/- [illegible]

[illegible]